# విజేత

డాక్టర్ లంకిపల్లె

వేసవి వేడికి పొగలు గ్రక్కిన భూమి తొలకరితో చల్లబడింది. పుడమి తల్లి అమృతం తాగినట్లు వుంది. ప్రతి అణువులో నవ చైతన్యం వచ్చింది. భూమి పచ్చ గట్టింది. తడి ఆరని పచ్చదనం సాయం సంధ్య వెలుగులో మెరుస్తూ వుంది. ప్రకృతి నిండా జీవకళ కాంతిపువ్వై పూచినట్లుంది.

మూడు రోజులుగా జ్వరంతో కాగిన చిన్నోడు గుడిసె బయటికొచ్చాడు. నిస్సత్తువుగా నడిచాడు. ఎర్ర చేను కాడ పుట్ట దగ్గర ఆగాడు. పుట్టమట్టి వాసన చూశాడు. అతనిలో చిన్న ఆశ చిగురించింది. ఈసుళ్ళు రావచ్చునని పసిగట్టాడు. కరుకోలతో పెరుగుతున్న పుట్టకోవులు తవ్వాడు. పుట్టపై భాగం సుమారుగా నదును చేసి పల్లంగా వున్న చోట గుంత తీశాడు. కామగ పుల్లలతో ఎత్తుగా బొల్లు పెట్టి వాటిపైన పచ్చని ఆకులతో కప్పి బురద మట్టితో పూత వేశాడు. వాసన గింజ వెలిగించి గుంతలో వేసి పుట్ట మూసి వేశాడు.

ఆరడుగుల భారీ మనిషి చిన్నోడు. కట్టె శరీరం. విల్లులాంటి కనుబొమ్మలు, చింపి జుట్టు, చిరుమ గుబురుమీసాలు, నల్లటి పళ్ళు. అతని తల మాసింది, పళ్ళు మాసింది, పలువలు మాసాయి. శరీరమంతా పొడరు అద్దినట్లు దుమ్ము పేరుకు పోయింది. అతనికి ఆ ధ్యాసే వున్నట్లు లేదు. ఆకలితో కడుపు మండుతూ వుంది. బాధ సెగలతో ముఖం మాడినట్లుంది. కళ్ళలో బాధ ప్రతిఫలిస్తూ వుంది. నిండుగా చెదలు పట్టిన చెట్టులా వున్నాడు. పుట్ట, చెట్టు, గుట్ట అతని జీవనోపాధికి ఆధారాలు. మొద్దు కత్తి, మూరెడు తమర కొయ్య, మూడుమూర్ల కరుకోల అతని పనిముట్లు. చిన్నోడి జీవితం చాలా పరిమిత మైనది.


చిన్నోడికి చేదోడు వాదోడుగా వుండే చేతికందిన కొడుకు గుర్తుకొచ్చాడు. అతని మనసు పురుగులు పారాడే పుట్టలా మారింది. గుడిసెపాలెం వైపు నడిచాడు యాంత్రికంగా, ఏదో ప్రవాహంలా కొట్టుకుపోతున్న నల్లరాయిలా.

గుడిసెపాలెం ఫకాలున నవ్వింది. పది కముజాల కూతల స్వర సమ్మేళనాన్ని మించిన నవ్వులు! కలమాగిన మామిడి పండును చిలుకలు చూసినట్లు చూస్తున్నారు. నవ్వుతున్నారు పెద్దలు, పిల్లలు. వాళ్ళు చూస్తున్నది ఫోటో — చిన్నోడు, లచ్చి వున్న ఫోటో. ఫోటోలో చిన్నోడు, లచ్చి నవ్వుతున్నారు. అక్కడ చేరిన చిన్నోడు అందరితో కలిసి నవ్వాడు. కాని కలిసి నవ్వటానికి లచ్చి లేదు. అతని పెదవులు నవ్వుతున్నాయి. ఎదలో బాధ రగులుతూ వుంది.

సంధ్య వెలుగులో గుడిసెపాలెం మునిగి తేలుతూ వుంది. సెలం చెరువు ముందర రేపటిని గురించి ధ్యాసలేని ఇరవై కుటుంబాలు కలిస్తే గుడిసెపాలెం. సెలం చెరువు చెరువు కాదు, పెద్దకుంట. వర్షం పడినప్పుడు మాత్రమే సెలం చెరువులో నీరు వుంటుంది. నీటి వనరు లేదు. నీరు నిలువటానికి పెద్ద కట్టలేదు. గుడిసె పాలెం పాలేగాళ్ల ఊరు కాదు. అది పాలేగాళ్ల వారసుల గుప్పెట్లో వున్న గుడిసెలు. సెలం చెరువులో నీరు తీరులాగే గుడిసెపాలెం ఆర్థిక స్థితిగతులు. పూటకు బత్తెం దొరికిన వాడు పెద్ద పండగ, లేనివాడు ఎండగ. వారికి గుడిసే తీర్థం. వాకిలే వారణాసి, కడుపే కైలాసం. వినయం, విధేయత వారికి ఆభరణాలు. సహనం వారికి వజ్ర కవచం. వారిలో 'నా' అన్న భావం ఇంకనూ మొలకెత్తని మనుషులు. ఎర్రటోపి అంటే నేటికీ భయపడే తప్పు చేయని కేడీలు. లేమిలో కలిమివారి నవ్వులు. నవ్వినా ఊర్లే నగరాలవుతాయంటారు. కాని తరతరాలుగా నవ్వులతో మునిగి తేలే తాటాకు గుడిసెలు గుడిసెలుగానే వున్నాయి. వ్యర్థమైన ఆర్థిక ప్రగతి సూత్రం గుడిసె పాలెంలో నిరూపించింది.

చెట్టును వదలి బిలబిలా వెళ్లే చిలుకల్లా వెళ్లారు గుమికూడిన జనం. చిన్నోడి చేతిలో ఫోటో నవ్వుతూ వుంది. చిన్నోడి నవ్వు ఆగిపోయింది. ఫోటోను అతని కూతురు లాక్కొని కళ్లప్పగించి చూసి చూసి ముడుచుకొని గుడిసెలోకి వెళ్లింది. ఎదలో బాధ చిన్నోడిని కుంగ దీసినట్లు గొంతు కూర్చున్నాడు. రెండు చేతులతో తల పట్టుకున్నాడు. చీకటి పడింది. చంద్రుడు ఆకాశంలో చీకటి ముసుగు తొలగించి మెల్లగా బయట పడ్డాడు. గొంతుకూర్చున్న చిన్నోడు కదలలేదు. మనసు మండుతూ వుంది.

"అయ్యా! లే! సంగటి ముద్ద బదులిచ్చింది పక్కింటి అక్కమ్మ". ఏడేళ్ల కూతురు కుదిపి లేపింది, చిన్నోడిని.



## దీపావళి కథల పోటీలో రూ. 200 కన్సోలేషన్ బహుమతి పొందిన కథ

"నాకొద్దు నువ్వు తినుపో"

"ఊహూ నువ్వూ తిను" చెయ్యిపట్టి లేపింది కూతురు.

చిన్నోడు సంగటి ముద్ద, కూర అరచేతిలో పెట్టుకున్నాడు. కూతురుతో కలిపి తిన్నాడు. సత్తుగ్లాసుతో రెండుగ్లాసుల నీళ్ళు తాగాడు. ఆకలి బాధ కొంత తగ్గింది.

చిన్నోడు కుందేటివల ఎత్తుకున్నాడు. చాలాకాలంగా వల తాకటానికి బుద్ధి పుట్టలేదతనికి. మూలపడిన వల చిక్కుపడింది, అతని జీవితం లాగా. ముడుచుకు పడుకొన్న కూతురు వైపు చూశాడు. బిడ్డకు తిండి పెట్టలేని తండ్రి ఎందుకు? నీరసంగా నవ్వుకొంటూ గుడిసె ద్వారానికి తడికె అడ్డం పెట్టి వల, కర్రకోల, తమరు కొయ్యలతో ముందుకు నడిచాడు. అతడు అనాది యూనాది. సభ్య సమాజం దారి తప్పి బహుదూరపు ప్రయాణం చేస్తున్న బడుగు మనిషి.

"అబ్బో! చిన్నోడి యాట మార్గం!"

గుడిసెల ముందు గుసగుసలు వినిపించాయి.


"ఏదో మేకానికి చావు మూడింది!"

నవ్వుల గలగలలు అతని గుండెల్లో గులకరాళ్లలా మెదిలాయి. నవ్వే వారిపై కోపం రాలేదు చిన్నోడికి.

గుట్టల సందు చేరాడు చిన్నోడు. వీటి వరసగా వున్న పల్లపు సందులో వల వేశాడు. చుట్టుపక్కల చిన్నచిన్న కంపలు వేశాడు.

"నువ్వేసిన కళ్ల దాటుతావా?
నీ మడిలో నీళ్ల తాగుతావా?
రైతన్నా! నువ్వే నా నేస్తం!"

అంటుందట కుందేలు. కుందేలుకు మానవ



> ప్రభుత్వం ప్రజల క్షేమం కోసమే పనిచేస్తున్నంత కాలం ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ప్రభుత్వాన్ని నడిపిస్తున్నంత కాలం, వ్యక్తుల, ఆస్తుల హక్కులను కాపాడుతున్నంత కాలం, పత్రికా స్వేచ్ఛను ఆత్మస్వాతంత్ర్యాన్ని పదిలపరుస్తూ ఉన్నంతకాలం ఆ ప్రభుత్వాన్ని సమర్థించ దగును.
>
> ఆండ్రూ జాక్సన్
>
> తొలిసారి పదవీ స్వీకార ప్రసంగం 1829 మార్చి4

భాష రాదు. బహుశా పై మాటలు దాని అలవాటుకు అక్షరరూపం కావచ్చు. అది వేటగాడి కళ్లని కుందేలికేం తెలుస్తుంది!—

చిన్నోడు చెట్టుచాటున మైనిడలో కూచున్నాడు. వెన్నెలసోనలో ప్రకృతి సోయగాలు మెరుస్తున్నాయి. కొండగాలి మత్తుగా వీరన సంగీతం వినిపిస్తూ, మెల్లగా వీస్తూ వుంది. పుడమితల్లి వెన్నెల చల్లదనంలో జోగుతూ వుంది. స్తబ్ధంగా కూచున్నాడు, తీవ్ర శాపగ్రస్తుడిలా చిన్నోడు.

దూరంగా పికిలిపిట్ట జంట కూసింది. స్తబ్ధంగా కూచున్న చిన్నోడిలో చలనం వచ్చింది. కొంతకాలంగా అతన్ని వీడని నీడ ఒంటరి తనం. నీడలా అతనితో తిరిగిన లచ్చి మాయ చేసింది, మై మరపించింది. వెన్నెల్లో వేటంటే చెప్పలేని ఉత్సాహం లచ్చికి. గుట్ట కింద గుట్టు చప్పుడు లేని చోట ఆమె సొగసులు అందాల మూట, మాటల సెలయేటి గీతం... ఆమె హద్దులు లేని మమకారంతో ఉత్సాహ పరిచేది, ఉసి గొలిపేది, ఉడుకెక్కించేది. పూరేడులా కూసేది — అదో ప్రపంచం చిన్నోడికి —

... ఒకమారు వేటకు వచ్చిన లచ్చి వెన్నెల్లో స్నానమాడుతున్నట్లు నిగనిగలాడింది. ఆకాశంలో ముసిముసి నవ్వులతో చుక్కలను చూస్తూ నిలుచున్నది.

"సుక్కలేం చూస్తావు సుక్కా!"

అన్నాడు చిన్నోడు. లచ్చి ఫకాలున నవ్వింది, పికిలిపిట్ట కూతలా. చందమామ మబ్బుమాటు కెళ్లాడు...

"మామా! నువ్వెంత మంచోడివి" అంటూ ఎదమీద వాలిపోయింది...

అది మరపురాని గతం. చిన్నోడి ఆలోచనల నిండా లచ్చి నిండిపోయింది. చిన్నోడికి ఆమె వేగుచుక్క. అతనికే కాదు, గుడిసె పాలేనికే ఆమె వెలుగు. ఎప్పటికప్పుడు కడుపు కూటికి కటకట అయినా పరిశుభ్రత ఆరోగ్యానికి మూలమని అందరికి చెప్పింది లచ్చి. మగవాళ్ల అదుపులేని జుట్లు కత్తరించి క్రాపు పెట్టుకోమని సలహా ఇచ్చింది. అధిక సంతానం పేదల దారిద్ర్యానికి మూలమని ఇద్దరు బిడ్డలతో ట్యూబెక్టమి ఆపరేషన్ చేయించుకొని మిగతా వారికి దారి చూపింది. బతుకు నవ్వుల పంటని టౌన్‌కెళ్లి చిన్నోడితో నవ్వుతూ ఫోటో తీయించుకొని అప్పుడప్పుడూ చూసి ఆనందించింది. ఆమెకు అక్షర జ్ఞానం లేదు. లోకజ్ఞానం మెండు. గుడిసె పాలేనికి వెలుగైన లచ్చి చిన్నోడిని వదలి పోయింది. చిన్నోడి గూడు చిన్నపోయింది. నలుగురిలో బతుకు పలచనయింది. ఆమె వెళ్లిపోయినా అందరి హృదయాల్లో చోటు చేసుకొన్నది. అందుకే ఆమె ఫోటోతో అప్పుడప్పుడూ వారు మాట్లాడతారు, నవ్వుకొంటారు.

"గుట్ట, చెట్టు, పుట్టలకు తెలుసు—
లచ్చి చేసిన మాయ,
లచ్చి ఆడిన ఆట,
లచ్చి పాడిన పాట.—"

చింతతో చిన్నోడి మనసు పాడిన మౌనగీతం అది.

లచ్చి తలపులు చిన్నోడిలో అశాంతిని రెచ్చగొట్టాయి. చెట్టు చాటున నిలువ లేకపోయాడు. కాలు కదిలింది. గుడిసెపాలెం చేరాడు. ఫోటో తీసుకున్నాడు. వెన్నెలవైపు మళ్లించాడు. అదే నవ్వు — మల్లెపువ్వు విరిసినట్లు, అదే చూపు — ఉత్తేజపరచి మత్తుమందు చల్లే చూపు. తలకు చుట్టిన తుండుగుడ్డ నేలపరచి గుడిసె ముందు వెల్లకిలా పడుకొన్నాడు. తన్ను చూసి నవ్వేవాళ్ల గుర్రు పెట్టి నిద్రపోతూ వుంటే అతను నవ్వాడు. అది నవ్వుకాని నవ్వు, ఏడ్పు నవ్వు.

అతని బాధకు కారణభూతుడు పెద్దింటి నాగప్పపై కోపం చిన్నోడికి కళ్లనిండా ముంచుకొచ్చింది — అతని కోపతాపాల సత్తా ఎంత? ఎలుక బొరియతో కొండ ఎత్తు తరిగిపోదు, కొండ కూలిపోదు. ఉడత ఊపుకు మాను ఊగదు. చిరుగాలికి చేవబారిన చింతచెట్టు విరిగిపోదు. తనేం చేయలేదు. బతికున్నా చచ్చిన మనిషి! — జీవంలేని చిరునవ్వు చిన్నోడి పెదవులపై కదిలింది.

నిస్పృహ, నిర్వేదం తెరల మధ్య ముడుచుకు పోయాడు చిన్నోడు. ఏదో విచిత్రమైన వలలో చిగులుకు పోయినట్లని పించింది. ఆ రాత్రి అతని ఎదమీద కుందుతూ నడిచింది.

కలత నిద్ర నుండి దిగ్గున లేచాడు చిన్నోడు. ఆకాశంలో చంద్రుడు లేడు. చీకటి మసక మసకగా వుంది. వేగంగా నడక సాగించి గుట్టల సందు చేరాడు. వలలో కుందేలును చూసి సంబరంగా నడిచాడు. చిన్నోడిని చూసి కుందేలు గడగడ వణికింది. తమరకొయ్యతో దాని నడుంపైకొట్టి వల నుండి విడిపించాడు. కదలలేదు కుందేలు. వలను చుట్టి భుజంపైన పెట్టుకుని చెవులపిల్లి చెవి పట్టుకొని గుడిసెపాలెం వైపు నడిచాడు చిన్నోడు.

ఎంత లేదన్నా కుందేలు రెండు కేజీల కూర పడుతుంది. ముప్ఫయి నలభై రూపాయల డబ్బు చేతికందుతుంది. ఒక వారం పొట్టకూటికి కరువు లేదు అనుకొంటూ సంతోషంగా పెద్దపెద్ద అంగలతో నడుస్తున్న చిన్నోడికి నాగప్ప జీతగాడు ఎదురయ్యాడు.

"ఒరే చిన్నోడా నువ్వు గుట్టల సందు కెళ్లింది చూసి ఇక్కడే కూచున్నా. కుందేలు పెద్దదిగా వుందే. ఎవరో ఆఫీసర్లు చిన్నయ్యగారింటికి టిఫిన్‌కు వస్తామన్నారట".

"ఆ వస్తే ఏమంటా?"

"ఎంత అహంభావం! తెలియకడుగుతావా?



ఈ గుట్టలో గడ్డేసి, నీళ్లు పోసి నువ్వేమైనా కుందేళ్లను పెంచినావా? కుందేలు నీయబ్బసొమ్మా?''

ఆ మాటల పోటు అర్థమైంది చిన్నోడికి. వొరు జారితే చినుకులు వలువలుగా చేరవేస్తాడతను వాళ్ల చిన్నయ్యకు. కుందేలును జారవిడిచి గుడిసెపాలెం నడిచాడు, సమాజ చిత్రహింసను ప్రసాదంలా స్వీకరిస్తూ వేదనంతా పంచభూతాలకు వదిలేసిన వేదాంతిలా.


చిన్నోడు అడివిని వదలి పల్లెను చేరటానికి ప్రయత్నించిన ఆటవిక తెగకు ప్రతినిధి. అడవిలో వున్న స్వేచ్ఛలేదు. పల్లె నాగరికత అబ్బలేదు. తనకంటూ స్థిరమైన వృత్తిని ఏర్పరచుకోవాలనే అర్థం తెలియని అల్ప సంతోషి! ప్రగతి పథంలో వెనుకబడిన వ్యక్తి. త్రిశంకుస్వర్గంలో ప్రతిన శక్తులకు ఎదురొడ్డి అనుమాన్య జీవన సమరం సాగిస్తున్న సామాన్యుడు. భూదేవి గర్భాన్ని నడకతో చీల్చే సాహసానికి సాల్పడని మనిషి! అండవెక్కి గెనాలు పెట్టటం తెలుసుకోలేదు. వరినారు పెరకటం తెలియదు. పంట కోత తెలియదు. సేద్యం తెలుసుకోవటం బ్రహ్మవిద్య కాదు. కాని ఆచార, అలవాట్ల బ్రహ్మాస్త్ర బద్ధుడు. సోమరితనానికి బానిస.

చిన్నోడు తేనెటీగలు వళ్లు తూట్లు పెడుతూవుంటే ముఖానికి గుడ్డ కప్పుకొని తేనెపట్టుతుంచి తేనెపట్టగలడు. అరచేతులు బొబ్బలు పోతున్నా గులకరాళ్ల మధ్య మంగవేర్లు తవ్వి మంగ చెక్క కొట్టగలడు. మండుటెండలో కొండల్లో, కోనల్లో ఎండుబోద కోసం మోపులు కట్టి దిగవేయగలడు. విషప్పురుగుల నిలయమైన పుట్టలు కప్పి ఈసుళ్లు పట్టగలడు.

చిన్నోడికి పెద్దింటి తోపులకు, పంటలకు కావలి కాయటం అలవాటు. పంటలు పెద్దింటికి, పేదరికం చిన్నోడికి! అతను తలచుకొంటే పడగెత్తి ఆడే పామును పట్టగలడు, కాని పెద్దరికానికి ఎదురుచెప్పి బతుకు సాగించలేడు—

వేటకు పోయి వట్టి చేతులతో దిగాలుగా వచ్చిన చిన్నోడిని చూసి గుడిసెపాలెం గలగల నవ్వింది.

తుర్రుమని ఎగిరే పిట్టల్లా గెంతుతూ పరుగులు తీశారు సెలం చెరువులోకి గోచీలు మాత్రం వున్న గుడిసెపాలెం పిల్లలు. గ్రామానికొక పాఠశాల వున్నా యానాది పిల్లలకు అవి చీకటి గుహల్లా కన్పడతాయి. ఊరికి దూరంగా ప్రకృతి ఒడిలో




పుట్టి పెరిగిన పిల్లలకు ఎన్నో ఆకర్షణలు. సెలం చెరువులో లోతుగా సెలం చేసి మునగవచ్చు. బంకమట్టితో బొమ్మలు చేసి ఆడవచ్చు. వారి కళ్లముందే చిగురించి, పూతపూసి, కాయకాసే సరికి, రేగి, నేరేడు, వెలగచెట్ల ఆకర్షణ —. కరిగే మేఘాలు, భయపెట్టే ఉరుములు, చల్లటి వానజల్లుల ఆకర్షణ —. ఎగిసే పిట్ట, పాడే కోయిల, ఊరించి పరుగుతీసే ఉడుత — ఇంకా ఎన్నెన్నో ఆకర్షణలు! ప్రకృతికి మహత్తర శక్తి వుంది. ఆ ఆకర్షణకు లోనైతే మరి బయటపడటం కష్టం. బడి బంధిఖానాలో యానాది పిల్లలను నిలపటం ఉపాధ్యాయులకు అతి కష్టసాధ్యమైన పని. ఇరవై గుడిసెల్లో ప్రతి గుడిసెలోనూ పిల్లలున్నా ఏ ఒక్కడూ ఒకటో క్లాసు పూర్తి చేయలేదు.

ముందురోజు పుట్టకప్పిన విషయం గుర్తుకొచ్చింది, చిన్నోడికి. ఆదరా బాదరా నడిచాడు. సెలం చెరువులో పిల్లలు చిన్నోడిని చూసి నవ్వారు. పిల్లోడిని తిట్టి, కొట్టయినా బడికి పంపించమన్న లచ్చిమాటలు వినివుంటే తనకీ దుర్గతి పట్టి వుండేది కాదనుకున్నాడు చిన్నోడు. కాల ప్రవాహంలో కొట్టుకుపోతున్న వల్లీమలా కదిలాడు.

చిన్నోడు పుట్ట చేరేడు. చిన్నోడు వేసిన వానవకు పుట్టలో ఈసుళ్లు పైకి వచ్చి గుంటలో పడ్డాయి. చిన్నోడు సమయానికి రాలేదు. పైకప్పులో రంధ్రం పడింది. పైకి వచ్చాయి ఈసుళ్లు, పుట్టపైన ఆడుతున్నాయి. చిరుగాలికి కొట్టుకపోయి ముండ్ల చెట్ల మీద పడుతున్నాయి. లే ఎండలో మిలమిల మెరుస్తున్నాయి. మెత్తటి రెక్కలూడి పోగా చీమల్లా నేల పారాడుతున్నాయి. కాకులకు ఆహారంగా మారుతున్నాయి.

చిన్నోడిని చూసి కాకులు ఎగిరిపోయాయి. పుట్టకప్పు తొలగించాడు, చిన్నోడు. గుంత నిండా వున్న ఈసుళ్లను పైగుడ్డలో కెత్తుకున్నాడు. అటు ఇటు మూడు మార్లు కుదిపాడు. ఈసుళ్ల రెక్కలూడి పోయాయి. గుడ్డ పరిచేట్టి ఎగనూదాడు. రెక్కలెగిరి పోయాయి. గంట సేపు ఈసుళ్లను ఎండబెట్టాడు. ఈసుళ్లను రైతులకమ్మాడు. రెండుశేర్లు వడ్లు వచ్చాయి. గుడిసెకెళ్లి వడ్లు కూతురుకిచ్చాడు. కూతురు రోట్లో పోసి దంచింది. నడ్లూ, తవుడూ నూకలయ్యాయి. నూకలతో కాచిన గంజి తాగి గుడిసెలో నడుం వాల్చాడు నంజీవి. అలసటతో నిద్రమత్తు ముంచుకొచ్చింది. వళ్లు తెలియని మొద్దు నిద్ర!—

సెలం చెరువు కట్టమీద ఒక చేత్తో పన్ను క్కర తిప్పుకొంటూ, మరో చేత్తో సరిగాపంచె సవరించుకొంటూ, తాంబూలం నములుతూ నడుస్తున్నాడు నాగప్ప, ఠీవిగా. బాగా మాగిన ముష్టిపండు రంగు శరీరం. పాము కుబుసం లాంటి దుస్తులు, ఉచ్చులకు సనికొచ్చే గుర్రపు వెంట్రుకల్లా మెరుస్తున్న తల వెంట్రుకలు, కోడి కత్తిలాంటి మీసం. అతని నుదట కన్పడీ కన్పడనట్లున్న నామాలు, నాగుపాము పడగ మీద చార్లలా వున్నాయి. గుడిసెపాలెం సమీపించాడు నాగప్ప. 'బ్రేక్'మని బ్రేమ్ను వచ్చింది. నేతిదోసె, కుందేలు కూర వాసన గుప్పుమన్నాయి. గుడిసెల్లో పిల్లలు 'కిసకిస' మన్నారు. పెద్దలు గుడిసెల బయటకొచ్చారు కలుగుల్లో ఎలుకల్లా.

''రోడ్డుపని ఎంతవరకు పూర్తయింది?'' నాగప్ప అడిగాడు.

''ఏమయింది. సగం కూడా కాలా''.

ప్రభుత్వానికి దృఢమైన ప్రాతిపదిక దయాదాక్షిణ్యాలు కాదు. న్యాయపాలన గొప్ప పారిశ్రామిక, సాంఘిక విప్లవాన్ని మార్పు చేయడమూ, అదుపు చేయడమూ వ్యక్తుల వల్ల అయ్యేది కాదు. వాటి ప్రభావం నుంచి ప్రజలందరినీ, వారి శక్తి యుక్తులను వదిల పరచకపోతే దేశ రాజకీయ జీవితంలో సాంఘిక న్యాయానికి ముఖ్యావసరమగు సమానత్వం అవకాశం అనేవి ఉండజాలవు.

—వుడ్రోవిల్సన్ పదవీ స్వీకార ప్రసంగం, 1913 మార్చి 4



## విజేత కథారచయిత పరిచయం

**ఉ**దయం వార పత్రిక నిర్వహించిన దీపావళి కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన 'విజేత' కథారచయిత డాక్టర్ లంకిపల్లె కన్నయ్య నాయుడు. చిత్తూరు జిల్లాకు చెందిన వారు. ప్రస్తుతం శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎకనామెట్రిక్స్ ప్రొఫెసర్‌గాను, సెంటర్ ఫర్ ప్లానింగ్ అండ్ డెవలప్ మెంట్ స్టడీస్ డైరెక్టర్‌గాను ఉన్నారు. తిరుపతిలోని కృష్ణ దేవరాయ విద్యా సాంస్కృతిక సంఘం అధ్యక్షుడయిన కన్నయ్య నాయుడికి 1986 లో ఆంధ్ర ప్రభ వార పత్రిక నిర్వహించిన దీపావళి కథల పోటీలో 'జీవనం' కథకి ప్రథమ బహుమతి లభించింది. 1989 లో ఆంధ్ర ప్రభ, న్యూయార్క్ తెలుగు సాంస్కృతిక సంఘం నిర్వహించిన శుక్ల ఉగాది కథల పోటీలో 'వేరు తెగని పూత'కు ద్వితీయ బహుమతి లభించింది. ఆయనకు గ్రామీణ జీవన చిత్రణ పట్ల అభిరుచి ఎక్కువ.

సంగినంగిగా నలుగురు జవాబు చెప్పారు.

"నవ్వుతూ నాటకాలాడ్తే ఏమేం జరుగుతుంది?"

నాగప్ప హూంకరించాడు. నిలుచున్న జనం తలలు వంచారు. నాగప్ప మీసం మెలివేశాడు, అలవాటు ప్రకారం.

పట్టణాన్ని, పల్లెల్ని కలుపురోడ్డు గుడిసెపాలెం ముందుగాపోతుంది. ఆ రోడ్డుపై గుత్తాధిపత్యం నాగప్ప కొడుకు చిరంజీవులుది. అతనే కాంట్రాక్టర్. అతనికి ఇష్టం వచ్చినప్పుడు పని చేయిస్తాడు. వేరే కాంట్రాక్టర్ అడ్డు రాకూడదు. పని చాలావరకు పేదల శ్రమదానంతో జరుగుతుంది. బిల్లు చిరంజీవులుకు అందులో అధికారులకు భాగం వుందంటారు. రోడ్డు గుడిసెపాలెం ముందువెళ్తుంది. అందుచేత గుడిసెపాలెం జనం పనిచేయాలి. అభివృద్ధి కార్యక్రమాలలో వారికి బాధ్యత, భాగం వుంది కనుక. బాట ప్రగతికి మార్గం. ప్రగతి మార్గం ఫలితం ఎవరికి? అది అందరికీ తెలిసిన చిదంబర రహస్యం.

నాగప్ప ఏకైక పుత్రుడు చిరంజీవులు. అతను సమాజసేవ పేరుతో జీతం, భత్యం లేకుండా గ్రామీణ పేదలనే గొర్రెల మందలనుకాస్తున్న తోడేలు. అతనికి ఆఫీసర్లతోనే పని. అందుచేత అతనికి పట్టణంలోనే తెల్లవారుతుంది, పొద్దు గ్రుంకుతుంది. పల్లెకు రావటం జరిగితే అది రాత్రి పూటే.

చిన్నోడు కనిపించలేదు నాగప్పకు.

"చిన్నోడెక్కడ?" నాగప్ప దర్పం రంకేసింది.

మూలుగుతూ వచ్చాడు చిన్నోడు.

"ఏరా, నువ్వెందుకెళ్లడం లేదు రోడ్డు పనికి?"

"జరం"

అది రవంత కృత్రిమంలేని మాట.

"మాయదారి రోగమా?"

తల దించుకున్నాడు చిన్నోడు.

"పాము సంగతి చూశావా?"

"ఎక్కడా కన్పడందే?"

"గుడిసెలో వెల్లికలా పడుకొంటే ఎలా కన్పడుతుంది?...

నీ పెండ్లాం వచ్చిందా? అక్కడెవరినైనా మరిగిందా?"

చిన్నోడి ఎద కుతకుత వుడికింది. పెదవులు నవ్వాయి. గుంట కళ్లు మిణుగురు పురుగుల్లా మెదిలాయి.

"పుట్టలో సెయ్యిపెట్టి సావమంటావా?"

"చిటపటలాడకు. బతికి నువ్వు సాధించేదేమిటి? నపుంసకపు వెధవా?"

చిన్నోడికి ముండ్ల కంపతో కొట్టినట్లనిపించింది. మాయని గుండెగాయం నెత్తురు కమ్మింది.

"వేషాలెయ్యకు. రేపు సాయంత్రానికి పామును పట్టకుంటే నీతోలు వలిపించేస్తా".

చెట్టంత మనిషి భూమిలోకి క్రుంగినట్లనిపించింది. పడగెత్తిన నాగుపాము ఎదుట విచ్చిలుకలా గడగడ వణికాడు చిన్నోడు.

పేదవాడి బేలతనం నిస్సహాయతతో కదలాడే అతని కష్టాల నీడలు నాగప్పకొక విచిత్ర వినోద ప్రదర్శనలాంటిది. ఆ ప్రదర్శన నడిపించటంలో నాగప్ప గొప్ప నిపుణుడు.

ఎడమ చేతి చిటికెన వేలితో బెదిరించాడు నాగప్ప. చిటికెన వేలిగోరు పులిగోరులా మూడు అంగుళాలు వుంది. నాగప్ప మాట్లాడుతూ వుంటే పచ్చి నెత్తురు నోట్లో కదలాడుతున్నట్లుంది, నములుతున్న తాంబూలం. నాగప్ప చివరిసారిగా కళ్ళెర్ర చేసి వెళ్లాడు.

గుడిసెలో గొంతు కూచున్నాడు చిన్నోడు. సర్వాంగాలను తనలోకి ముడుచుకొన్న తాబేటి చిప్పలా మారిపోయాడు. కాని అతని మనసు మండుతూ వుంది —

మనుషులకులాగే జీవ జంతువులకు తిరిగే వేళలు, మార్గాలు వున్నాయి. సహజ ప్రవృత్తులున్నాయి. ప్రాణరక్షణ కవచాలున్నాయి. పదిరోజుల క్రితం రాత్రిపూట చింత తోపులో తనదారి కడ్డుపడిన చిరంజీవులును బుస్సుమని బెదిరించింది పాము. చిరంజీవికి పాములంటే చచ్చే భయం. చిన్నోడు అనుకొని వుంటే పాము జాడను శోధించి వారం తిరక్కముందే పట్టి వుండేవాడు. పామును పట్టటంలో అతని నేర్పు ఎవరికీ అబ్బనిది.

ఎవరి బిడ్డ వారికి ప్రాణం. పామును చంపి అతని కొడుకును ప్రాణగండం నుండి తప్పించమని చివరి సారిగా ఆజ్ఞాపించాడు నాగప్ప. ఎదురు చెప్పే ధైర్యంలేదు చిన్నోడికి. కాని అతనికి ప్రాణంకంటే మిన్న చిన్నోడి కొడుకు చిక్కడు. చిక్కడి చావు తలచుకొంటే పగుళ్లు వదులుతుంది చిన్నోడి గుండె. అతనిలో చురుకుతనం చల్లబడుతుంది. చొరవ కొండెక్కుతుంది. అందుకే అతనికి పామును పట్టడం ఇష్టం లేదు. పామును పట్టకపోతే ఏమవుతుంది? నాగుపాముకంటే పదిరెట్లు విషపూరితం నాగప్ప! నాగప్ప దర్పం పడగ నీడలో బతకటం కష్టం! ఎలా? ఎటూ తోచక సందిగ్ధంలో సతమతమయ్యాడు చిన్నోడు. ఉచ్చుల్లో తగులుకొన్న ఉడుతలా గిలగిల లాడింది మనసు.

చిన్నోడికి న్యాయం జరుగుతుందన్న నమ్మకం అడుగంటింది. రేపటిపై ఆశ ఏమూలా లేశ మాత్రం లేదు. నిరాశ అమావాస చీకటిలా దట్టంగా పేరుకుపోయింది. జీవితంపై విరక్తి విషంలా నరనరాలలో పాకింది. అంతటి నిర్వేదంలో కూడా చిక్కడి విషాదపు చావు సంఘటన చిన్నోడి కళ్లముందు కదిలింది—.

పెద్దిండ్ల తోపులకు, పంటలకు కావలి అంటే కత్తిమీద సాము. రెప్పపాటు ఏ మారితే, దొంగతనం జరిగితే అది కంచే చేను మేసినట్లవుతుంది. దొంగతనం ఎలా జరిగినా, ఎవరు చేసినా అది

> ప్రజాస్వామ్యం ప్రతి వ్యక్తిలోని శక్తులను వికసింపజేస్తుంది. కనుక ప్రజాస్వామ్యం పట్ల నాకు విశ్వాసం.
>
> —వుడ్రోవిల్సన్ 1912 సెప్టెంబర్ 4వ చేసిన ఒక ప్రసంగంలో

కాపలివాడి మీద పడుతుంది.

వాగప్ప తోటకు కాపలి వున్నప్పుడు పొలెగాడు లాంటి చిక్కు ప్రమాదంలో చిక్కుకున్నాడు చిన్నోడి కొడుకు చిక్కడు. అతనికి అమ్మ లచ్చి పెట్టిన ముద్దు పేరు చిన్ని కృష్ణుడు. కాని గుడిసెపాలెం చిక్కడుగా మార్చివేసింది.

మామిడికాయలు బాగా ముదరలేదు, కాబట్టి ఆ రోజురాత్రి కావలి కెళ్లలేదు చిన్నోడు. పగటి కావలికని పొద్దు మొలవక ముందే మామిడి తోపుకెళ్లిన చిక్కడికి మామిడికాయలు చెట్టుకింద కన్పించాయి. కాపలా కాసే వాడేగాని చెట్టులో కాయలు ఎప్పుడూ తాకి ఎరగడు చిక్కడు. అవి వాడు అంటరాని కాయలు! అలాంటి కట్టు బాటుల్లో వున్న పది సంవత్సరాల చిక్కడికి చెట్టుకింద కాయలు చూసేసరికి నోరూరింది. కళ్లు పెద్దవయ్యాయి. మొలకున్న గుడ్డ జానెడు వెడల్పు చింపి గోచి పెట్టాడు. మిగిలిన గుడ్డను జోలిచేసి జోలి నిండుకు మామిడికాయలు నింపి గుడిసెపాలెం వైపు పరుగు లంకించాడు, లంకెల బిందెలు దొరికినట్లు. అతని దురదృష్టం వాగప్ప సేద్యగాడి కంట్లో పడ్డాడు. అంతే, డేగ కాలి గోర్లలో చిగురుకొన్న కోడి పిల్లలా ముడుచుకు పోయాడు. అతని మాటలు వినే నాధుడు లేదు. మొరాలకించే దేవుడు లేదు. చిక్కడినవళ్లు హూనమైంది.

వాగప్ప ఇంటిముందు చిక్కడిని నిలిపి మంగలి సగం తల వికారంగా గొరిగాడు. చాకలి ఎర్రమట్టి, సున్నంతో వళ్లంతా నామాలు పెట్టాడు. మామిడి కాయలు, పాత చెప్పుల హారాలు తగిలించి ఊరంతా తిప్పారు. కాళ్లకు చెప్పులు తొడగని ఆచారం వారిది. మెడలో చెప్పుల హారంతో వున్న కొడుకును చూసి చిన్నోడి హృదయం మండింది. లచ్చి ఎదలో సుడిగుండాలు చెలరేగాయి. వారు పెదవి కదపలేదు. బొగ్గుల మూటల్లాగా మూగ హృదయాలు కుమిలాయి. ఎండ నెత్తిమీద కొచ్చేసరికి సొలిపోయిన చిక్కడిని భుజం మీద మోసుకొచ్చి గుడిసెలో పడేశాడు చిన్నోడు. తడిగుడ్డతో చిక్కడి వళ్లంతా తుడుస్తుంటే లచ్చి మనస్సు తల్లడిల్లింది. చిన్నోడికి తల కొట్టేసినంత అవమానంగా వుంది. కొడుకు మీద కొండంత కోపం, లావాలా ఎదలో పెల్లుబికే బాధ!

ఆ సాయంత్రానికి తెలిసింది. మామిడికాయల దొంగతనాలు చుట్టుపక్కల గ్రామాల్లో కూడా ఆ రాత్రే జరిగాయని. ఎవరో భారీ ఎత్తున దొంగతనాలు సాగించి, లారీలో కాయలు తరలించారని, ఆ మాట విన్న వాగప్ప జవాబు

"వాళ్ల సంగతి అట్లా వుండనీ. ఇక్కడున్న నామార్థా నాయాళ్లకి సీకూ చింతా లేకుండా పోయింది. భయమూ భక్తి సన్నగిల్లాయి. అప్పుడప్పుడూ ఇలాంటి పూజలు జరిగితే వళ్లు దగ్గర పెట్టుకొని జాగ్రత్తగా వుంటారు."

గ్రామంలో వాగప్ప మాటకు ఎదురు లేదు. అతని నిర్ణయానికి మారు అప్పీలు లేదు.

ఆ సాయంకాలానికి చిక్కడు చలి జ్వరంతో వణికి పోయాడు. అమ్మలక్కలు దిష్టి తీశారు. వళ్లు సెల్లపోయే జ్వరం తగ్గలేదు. పసరాకులు తలకు కట్టారు. రెండు రోజులకు కూడా జ్వరం తగ్గలేదు. గుటకెడు నీళ్లు కూడా మింగలేదు చిక్కడు. తమ దేవతకు కొలువు పెట్టారు గుట్టకింద. ఆ దేవతకు రూపం లేదు. వారి భాషకు లిపి లేదు. అంటూ, ముట్టూ లేకుండా బెల్లం పానకం తాగి రోజంతా ఉపవాసం వున్నారు... డప్పులు వాయించారు. దేవతను వేడుకొన్నారు. దేవత అంత త్వరగా కనికరించలేదు. పొద్దుగుంకే సమయానికి పూజారికి పూనకం వచ్చింది.

"చిక్కడికి మాకలు చెల్లిపోయె... అయినా మంత్రం వేసి చూడు" అని దేవత ఆదేశం.

లచ్చి చిక్కడిని టౌన్‌లోని ఆస్పత్రికి తీసుకెళ్లాలని మొత్తుకొన్నది. అందుకు గుడిసెపాలెం సుముఖంగాలేదు. ఆమె చేతిలో గవ్వకానులేదు, మెడలో తాళి కూడా లేదు, నల్లపూసలు తప్ప. చిక్కడు ఐదోరోజున కలవరింతలతో కన్నుమూశాడు శాశ్వతంగా.

చిక్కడి చావుతో చిన్నోడు జీవచ్ఛవంలా మారాడు. అతనికి పనిపాటల ధ్యాసలేదు. ఊపిరిలో వూపిరిలా, కండలో కండలా తనతో పెరిగిన కొడుకు పోవటం వూహించని కల. అది తట్టుకోలేని బాధ. వివరణలు చెప్పుకోలేని విరక్తికి గురయ్యాడు. లచ్చి ఎన్నోమార్లు ఎంతగానో ఓదార్చింది.

"మాకలు చెల్లిన చిక్కడితో మనం పోలేం. చావుకు చావులేదు. మన బిడ్డను పొట్టన పెట్టుకున్న వారూ మట్టిలో కలవక తప్పదు. కడుపులు మాడ్చుకొంటూ కూమంటే ఏ దేవుడికి దయ".


అతనిలో రక్తం నీరైనట్లనిపించింది. నీరసించి నిర్వీర్యుడయ్యాడు.

"కడుపుకు కూడు లేకపోతే పోయె, మానం కాపాడే గుడ్డ కరువు చేసిన నీతో కాపురం చేయలేను".

అని లచ్చి చివరి సారిగా అన్నమాటలు.

చిన్నోడిని వదిలి వెళ్లింది లచ్చి. అది వుండు మీద పుట్టలా పనిచేసింది. చిన్నోడు సగం కరిగిపోయాడు. బ్రొమికలు బయట పడ్డాయి. పదినెలల్లోనే పది సంవత్సరాల వయసు పెరిగినట్లు బక్కచిక్కి పోయాడు. ఎదుట లేకున్నా అతని ఎదలో లచ్చి నిద్రపోలేదు. ప్రపంచం అతనికి ఎదురు తిరిగినట్లనిపించింది.

కాల చక్రం కిందపడి నలిగిపోలేదు చిన్నోడు. కాలానికి మహత్తర శక్తి వుంది. అతని గాయాలకు లేపనం వేసింది. చిన్నోడిలో కొంత నిబ్బరం కలిగింది. చిన్నోడి మనసులో విషాద జ్ఞాపకాల తెరపడింది.



చిన్నోడి నల్ల పుట్టకూడులా మారింది. పరిసరాలతో, పరిస్థితులతో, సమాజంతో ఘర్షణపడి ఈటె పోటుల్లాంటి ఎదురు దెబ్బలు తిని పైకి లేవలేక మట్టి ముద్దలా గుడిసెలో నేలకు అతుక్కుపోయాడు చిన్నోడు.

మనిషి వక్రగతుడైనప్పుడు, న్యాయం గతి తప్పినప్పుడు సామాన్యుడు చేయగలిగిందేముంది?


మనిషి మట్టినుండే పుట్టివుండవచ్చు. కొందరి నిర్భాగ్యుల బతుకులు మట్టిలో ఆటగానే కడతేరవచ్చు. కాని మనిషికి మనసుంది. ఆ మనసును బల ప్రయోగంతో మార్చటం సాధ్యం కాదు. అందుకే చిన్నోడి మనసు పామును పట్టడానికి నిరాకరించింది.

నీరసించిన శరీరం. పట్టుతప్పిన మనసు. చిన్నోడి గుండె బరువుగా వుంది. శ్వాస ఆడటం కష్టంగా వుంది. పెద్ద గుండు గుండెపై దొర్లుతున్న బాధతో మూలుగుతూ కన్నుమూశాడు.

గొల్లుమన్నది ఊరు. నాగన్న నాటేరు వచ్చిన గుబురు చింత చెట్టులా నిలుచున్నాడు. ఉలుకు పలుకు లేదు.

తొలకరిలో తడిసిన మట్టిలా మారింది చిన్నోడి మనసు. మట్టిలో మెత్త చేతన కదిలింది. చీకటి కడుపును చీలుకొని కాంతి పుంజంలా బయటి పడింది ఆలోచన. చిన్నోడికారాత్రి శివరాత్రి అయ్యింది. మంచి చెడులతర్జన భర్జన! మనిషి కల్పించిన సామాజిక దురన్యాయపు ముళ్లపొదల మధ్య మనిషిగా బతకలేని బండగా మారిన చిన్నోడికి చలనం వచ్చింది. ప్రకృతిలో ఒక క్రమం వుంది. ప్రకృతి సిద్ధమైన సహజ ధర్మం వుంది. అది సామాజిక న్యాయానికంటే ఎంతో ఉన్నతమైంది, శక్తివంతమైంది. కళ్లున్న అదృశ్య శక్తి! — అతని ఆలోచనలో విద్యుద్దీపం వెలిగింది.

చిన్నోడు చీకటి వెలుగుల చిందులాటలో తెలతెలవారుతుండగా బయలు దేరాడు; కరుకోలతో, తమరకాయ్యతో. నిరాశ నిస్పృహలను




"సొడి సొడి చినుకుల్లో, చిమ్మ చీకట్లో చిరంజీవిని పగపట్టిన నాగపాము తరిమి కరచిందట!—"

ఆ వార్త దూకుడు గాలిలా వ్యాపించింది. నేల కతుక్కుపోయిన చిన్నోడిని తట్టిలేపింది కూతురు. సజీవ సమాధి నుండి లేచాడు, ప్రేతంలా చిన్నోడు. నిద్రమత్తుతో తూలుతూ ఊరు వైపు నడిచాడు —

నాగుపాము తరిమి కరిచిందో, తప్పతాగిన మత్తులో తోక తొక్కితే కరిచిందో తెలియదు. ఊరంతా గగ్గోలుగా వుంది. ఎడతెరిపి లేకుండా పాము కాటుకు మంత్రాలు చదువుతున్నారు. అంతలోనే ట్రాక్టరు వచ్చింది. క్షణాలలో చిరంజీవులతో ట్రాక్టరు టౌనుకు కదిలింది. గుడిసెపాలెం దాటింది ట్రాక్టరు. చిరంజీవులు నరాలు చల్లబడ్డాయి; కళ్లు మూతలు పడ్డాయి. చిరంజీవులు చావుకు కారణం పాము విషమో, భయమో తెలియదు. ట్రాక్టరు తిరిగి వచ్చింది.

అవతలపెట్టి ఉత్తేజంతో చింత తోపు దాటాడు. నేల తడితడిగా వుంది. పాము విడిచిన పొర కన్పడింది, పాము జాడ కన్పడింది. తమరకాయ్య కింద పడేశాడు. కరుకోలతో పుట్ట తవ్వి మట్టి వాసన చూశాడు. పాము పుట్టలో వుంది. పూనకం వచ్చిన వాడిలా పుట్ట కుళ్లగించాడు. కుబుసం విడచిన పాము బుస్సన పైకి వచ్చి పడగెత్తింది. చిన్నోడిని చూసి పుట్టలో అణిగింది. చిన్నోడు పక్క కోని రంధ్రంలో చేయి దూర్చి పాము తోకపట్టి చివాలున పైకిలాగి గిరగిర తిప్పాడు; దూరంగా విసిరాడు. పదిబార్ల కవతల పడింది పాము. కదలటానికి ప్రయత్నించింది. జారిపోయిన పొట్ట కింద పొలుసులు సహకరించలేదు. చిన్నోడు గద్ద వాలినట్లు తమరకాయ్యతో పాము తల అణిచాడు, కొనతోక పట్టి నేలకేసి రాశాడు. విషమున్న పాము తోక కొనపోయింది; నెత్తురు కమ్మింది. తోక వదిలేశాడు. పాము బుసపెడ్తూ తమరకాయ్యకు చుట్టుకుంటూ వుంది. చిన్నోడు మొల్లోంచి కుడిచేత్తో మడత చాకు తీశాడు. పడగ మీద అదిమాడు. పాము నోరు తెరిచింది. చాకుతో కోరలు తీసి తల మీద నొక్కాడు. విషం కక్కింది పాము. ఒకటిన్నర మూర పాము మెలికలు తిరుగుతూ వుంది. బుసలు కొడుతూ వుంది. చిన్నోడు పామును వెల్లకిలా తిప్పి కాళ్లతో తొక్కి పట్టుకొన్నాడు. తోక దగ్గర చాకుతో కోశాడు. చర్మం చేతికందింది. గోగునార తీసినట్లు పర్రున పాము తోలు తీశాడు. పచ్చి రక్తం చిమ్ముతున్న పామును వదలి వేశాడు. పాము పడగెత్తి ఆడింది. తడి ఆరుతూ వుంటే గట్టి పడింది పాము శరీరం; పట్టు తప్పింది; పడగ లేవలేదు — పాము నేలకొరిగింది.

చిన్నోడు పాము చర్మం చుట్ట చుట్టి మొలతాడుకు కట్టుకున్నాడు. చాకు మొల్లో చెక్కుకున్నాడు. ఒక చేతిలో కరుకోల, మరో చేతిలో తమరకాయ్యతో గుడిసెపాలెం బయలుదేరాడు. చిన్నోడికి నాగన్న గుర్తుకొచ్చాడు, మడి పట్టిన టెంకాయ చెట్టులా —

" పెద్దరికాలు శాశ్వతం కాదు. చిరకాలం కొనసాగే చిరంజీవులు లేరు. పేదరికానికి ప్రతీక అయిన చిన్నోడి లాంటి వారి అంతరాలలో మార్పు రాక తప్పదు. సమాజ ప్రగతి మాత్రం మార్పు.

ఇది చిన్నోడి మనస్సులో అవ్యక్తంగా, మసక మసకగా కలిగిన భావం! అతను సోమరితనాన్ని జయించాడు. అర్థం పర్థంలేని ఆచారాల కట్టుబాట్ల వలను తెంచాడు. మూఢ నమ్మకాల చీకటి తెరలను చీల్చివేశాడు. చిన్నోడు గట్టిగా నవ్వాడు. నవ్వుకొంటూ నడిచాడు. నడక వేగంతో ఆలోచనలు కదిలాయి — పాముతోలు అమ్మితే డబ్బు వస్తుంది. ఆ డబ్బుతో లచ్చికి గుడ్డలు కొనాలనుకున్నాడు. మల్లెపూలతో వెళ్లి లచ్చిని పుట్టింటి నుండి తీసుకు రావాలనుకున్నాడు. ఆమె రానంటే ఎత్తుకు రావాలనుకున్నాడు. కొండను పిండికొట్టే ధైర్యం, ఆత్మస్థయిర్యం, అనంత శక్తి చిన్నోడికి కలిగాయి.

చిన్నోడికి తెలుసు లచ్చి మనసు. లచ్చి రానంటే పొద్దు తూర్పుగా పొడవనట్లే. తూర్పు దిక్కుగా చూశాడు. మింట బారెడు పొద్దెక్కింది. లే ఎండ మరుగ్గా వుంది. చిన్నోడి మనసులో లచ్చి — పసుపు చీరతో ఊదారంగు రవికెతో, నుదుట రక్తం రంగు కుంకుమ బొట్టుతో విరిసిన మల్లెపువ్వులా నవ్వింది.

జడత్వం నుండి బయటపడిన చేతనా స్వరూపం చిన్నోడు గుడిసె పాలేనికి దారి చూపే నాయకుడిలా, జీమూత వాహనుడిలా ముందుకు నడిచాడు.

○